# వెలుగు రేఖలు

దేవిరాణి ఉష

గదిలోకి అడుగు పెట్టాడు మోహన్ గదంతా నిశ్శబ్దంగా ఉంది బెడ్ లైట్ డిమ్‌గా వెలుగుతోంది ఒక పక్క సింగిల్ కాట్ గది గోడలకు అర్ధనగ్న సుందరీమణులు ఫోటోల్లో నిలబడి ఉన్నారు వాటిని చూడగానే మోహన్ గుండె ఝల్లుమంది అతని నరాల్లో వేడి బయల్దేరింది

కిటికీ దగ్గరగా నిలబడి ఉంది ఒక ఆకారం వెనుక నుండి చూస్తేనే ఆమె శరీరాకృతి తీరుగా ఉంది ఆ సుందరి ముఖ సౌందర్యం మరింత అందంగా ఉండాలని మోహన్ భావన

మెల్లగా కిటికీ దగ్గరకు నడిచాడు ఆమెలో కదలిక లేదు

మోహన్ చిన్నగా దగ్గాడు ఆమె తల తిప్పలేదు

నీ కోసం నాలుగు వందలు కట్టాను ఆమె భుజంపై చెయ్యి వేస్తూ అన్నాడు

అది ఇక్కడ మామూలే ఆమె గొణుక్కుంది

మోహన్ పట్టలేని తమకంతో ఆమె భుజాల చుట్టూ చేతులు వేసి తన వేపు తిప్పుకున్నాడు

ఆమె తాచులా తలెత్తి మోహన్‌ని చూసింది మోహన్ బెడ్ లైట్ కాంతిలో ఆమెను చూసాడు

అంతే! విభ్రాంతిగా వదిలేసాడు ఆమె కూడా అతన్ని చూసింది ఆమె హృదయంలో వేల సముద్రాల ఘోష

**నువ్వు నువ్వు ఇది నిజమేనా! అడిగాడు మోహన్**

**ఆమె సమాధానం ఇవ్వలేదు ఆమెలోని దుఃఖం చెలియలి కట్ట దాటింది ఒక్కసారిగా మోహన్ కాళ్ళ మీద పడి దుఃఖంతో అతని కాళ్ళు కడగసాగింది**

**మోహన్ చాలా సేపు రాయిలా బిగుసుకుపోయాడు అతని మైండ్‌లో గతం తాలూకు స్మృతులు**

* * * *

మోహన్ శాస్త్రోక్తంగా వివాహం చేసుకున్న భార్య కల్పన అందగత్తె అంతే కాదు కల్పన నాటకాల్లో వేషాలు వేస్తుంది

అప్పట్లో మోహన్ ఎమ్ కామ్ పూర్తి చేసి ఉద్యోగం కోసం ట్రై చేసుకుంటున్నాడు అతనికి ఆస్తి ఉంది

రాఘవ మోహన్ ఫ్రెండ్ రాఘవ నాటకాలకు డైరక్టర్ శారదా కళా సమితి ఆర్గనైజర్ మోహన్ చదువు అయిపోయాకా సరదాగా రాఘవ ట్రూప్‌తో తిరిగేవాడు

కల్పన రాఘవ డైరక్ట్ చేసే నాటకాల్లోని హీరోయిన్ తల్లీ తండ్రి మధ్యతరగతి వాళ్ళు కల్పన చక్కని అభినయం వాచకం గల వ్యక్తిగా పేరు తెచుకుంది రాఘవకు కల్పన అంటే ప్రత్యేకమైన అభిమానం ఉంది కల్పన అతనికి దూరం వరుసన చెల్లెలు అవుతుంది

మోహన్‌ని ఆకర్షించింది కల్పన సౌందర్యం

కల్పన కోసం కూడా అతను ఎక్కువగా రాఘవ ట్రూప్‌తో తిరిగేవాడు చందాలు ఎక్కువ ఇచ్చి ఆ ట్రూప్‌ను పెంచాడు

రెండు సంవత్సరాలు తిరిగేసరికి కల్పనా మోహన్ దగ్గర అయ్యారు

మోహన్ తండ్రి సలహాపై ఫైనాన్సింగ్ కంపెనీ పెట్టాడు

రాఘవ సహాయంతో పెద్దలను ఒప్పించి మోహన్ కల్పనను వివాహం చేసుకున్నాడు

పెళ్ళి తరువాత కల్పన నాటకాల్లో నటించడం మానేసి చల్లగా కాపురం చేసుకుంటానని భర్తను కోరింది

తన భార్యలోని ప్రతిభ కేవలం వంటింటి వరకే పరిమితం చేయడం మోహన్‌కు ఇష్టం లేక పోయింది

కల్పనను నాటకాల్లో నటించి మరింత పేరు ప్రతిష్ట తెచ్చుకోమని బోధించాడు ఆమె మోహన్ మాట కాదనలేక పోయింది పిల్లలు పుట్టే వరకూ నటించి తరువాత మానేయాలనుకుంది

వాళ్ళ డ్రామా ట్రూప్‌లతో ప్రతి చోటుకు మోహన్ కూడా వెళ్ళేవాడు కల్పనకు అతను వస్తుంటే చాలా ధైర్యంగా ఉండేది

వాళ్ళ సంసారం లక్షణంగా సాగుతోంది

రాఘవ మెడ్రాస్‌లో వరుసగా నాలుగు రోజులపాటు డ్రామాలు వేయడానికి కాంట్రాక్ట్ తీసుకున్నాడు

కల్పన హీరోయిన్ ఆమెతో పాటు తను కూడా ప్రయాణానికి సిద్ధం అయ్యాడు మోహన్

దురదృష్టవశాత్తు ప్రయాణం రోజున మోహన్ పార్ట్‌నర్ మరణించాడు

మోహన్ ప్రయాణం ఆగిపోయింది అతను రానిదే తను వెళ్ళనంది కల్పన

ఆమె రానిదే అంతా అభాసు పాలవుతుందని అందరూ ఆమెకు నచ్చచెప్పి ప్రయాణం చేసారు మోహన్ కూడా కల్పనకు నచ్చచెప్పి ఒప్పించాడు

కల్పన రాఘవ ట్రూప్‌తో మద్రాస్ వెళ్ళింది

* * * * *

ఆరోజు అందరూ తిరిగి వచ్చే రోజు మోహన్ వాళ్ళను రిసీవ్ చేసుకోవడానికి స్టేషన్‌కు వచ్చాడు

ట్రైన్ ఆగింది అందరూ దిగారు కల్పన దిగలేదు

కల్పన ఎది రాఘవా! ఆత్రుతగా ప్రశ్నించాడు మోహన్ రాఘవ కళ్ళలో నీళ్ళు తిరిగాయి తల కిందికి వంచాడు

చెప్పు! కల్పన ఏది ? రాఘవ వాలకం అనుమానం కలిగించగా అడిగాడు

రాత్రి నాటకం ప్రదర్శించి హోటల్‌కు వస్తుండగా కల్పన కారు ఆపి ఆమెను నలుగురు దుండగులు కిడ్నాప్ చేశారు నేను పోలీసులకు రిపోర్ట్ ఇచ్చాను వాళ్ళు ఆమెను వెదికి తెచ్చి మనకు అప్పగిస్తామన్నారు నేను ఇక అక్కడ ఉండి చేసేది లేక వచ్చేసాను

రాఘవ మాటలకు మోహన్ నిర్విణ్ణుడు అయ్యాడు రాఘవా! నిన్ను నమ్మి నా ప్రాణాన్ని అప్పగిస్తే ఇలా ఆమెను నాకు దూరం చేస్తావా! పిచ్చిగా రాఘవ చెంపలు వాయించాడు మోహన్

మోహన్‌లోని ఆవేదన అర్థం చేసుకున్న రాఘవ అతనిపై కోపం తెచ్చుకోలేదు స్నేహితుడిని ఓదార్చడానికే ప్రయత్నించ సాగాడు

* * * * *

నెల రోజులు గడచిపోయాయి ఎన్ని ప్రయత్నాలు చేసినా కల్పన ఆచూకీ దొరకలేదు మోహన్ నిరాశతో క్రుంగిపోయాడు

కల్పన వెళ్ళనంటున్నా తనే వినిపించుకోకుండా ఆమెను ప్రయాణం చేయించి చేతులారా దూరం చేసుకున్నందుకు అతను బాధ పడని క్షణం లేదు

మోహన్ వంటరిగా మిగిలిపోయాడు అతని తల్లీ తండ్రి మళ్ళీ పెళ్ళి చేస్తామన్నా అంగీకరించలేదు

* * * * *

ఆనాడు అలా దూరం అయిన కల్పన తిరిగి ఈనాడు ఇలా సజీవంగా నిలిచేసరికి మోహన్ నోటమాట రానట్టుగా అయిపోయాడు

తన పాదాలపై కూలబడి విలపిస్తున్న కల్పనను లేపాడు ఆమె కన్నీరు తుడిచాడు

కల్పనా! ఇన్నాళ్ళు ఎక్కడ ఉన్నావు? ఈ కూపంలోకి ఎలా వచ్చావు ? ప్రశ్నించాడు

కల్పన గతాన్ని గుర్తు తెచ్చుకుంటూ మెల్లగా చెప్పసాగింది

* * * * *

ఆనాడు డ్రామా పూర్తయ్యాక కల్పనని కారులో హోటల్ దగ్గర దించమని చెప్పాడు రాఘవ అసలు మామూలుగా కల్పన అందరితో కలసి హోటల్‌కు వెళ్తుంది డ్రామా పూర్తి చేసే సరికి కల్పనకు కళ్ళు తిరగసాగాయి ప్రదర్శన హాల్‌లో ఇంకా కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయి అందుకే



రాఘవ ఆమెను ఒక్కదాన్ని హోటల్‌కు వెళ్ళిపోయి రూమ్‌లో రెస్ట్ తీసుకోమని చెప్పాడు

కల్పన కారులో కూర్చుంది కళ్ళు మూసుకుంది కారు సడన్ బ్రేక్‌తో ఆపాడు డ్రైవర్ కల్పన కళ్ళు తెరిచింది ఎదురుగా చీకటిలో మరో కారు ఆగి ఉంది డ్రైవర్‌ను కారు ఎందుకు ఆపావు? అని అడగాలనుకుంది కానీ డ్రైవర్ తమిళియన్ కల్పనకు తమిళ్‌రాదు

ఎదురు కారులో నుండి నలుగురు దృఢకాయులు దిగారు ఒకడు డ్రైవర్ మొహం మీద చరిచాడు డ్రైవర్ స్టీరింగ్‌పై వాలిపోయాడు

కల్పన బయవిహ్వల అయింది ఆ నలుగురూ కల్పనను కారులో నుండి బైటకు లాగారు

ఆరోజుతో కల్పన కమనీయ బవిష్యత్ చేదుగా మారింది

కల్పన చివరకు బొంబాయిలోని వేశ్యా వాటికకి జేరింది అక్కడ మరింత బయంకర నరకం అనుబవించింది

★ ★ ★ ★

కల్పన చెప్పడం ముగించింది

మోహన్ హృదయంలో శూలంతో మెలితిప్పినంత బాధ కలిగింది

కల్పనా! ఎంత నరకం అనుబవించావు అంటూ కల్పనను హృదయానికి జేర్చుకుని కన్నీరు పెట్టుకున్నాడు కల్పన కూడా అతని పరిష్వంగంలో సర్వం మర్చింది

మోహన్ మనసులో ఏదో మెదిలింది

కల్పనా' మనం వెళ్ళిపోదాం అన్నాడు

"ఎక్కడకు ? ఆశ్చర్యంగా చూసింది

మన ఇంటికి ?

మోహన్ మాటతో కల్పన నిటారుగా నిలబడింది

వద్దండీ నేను చాలా పతనం అయ్యాను నన్ను దూరంగానే ఉండనివ్వండి గడగడలాడుతూ అంది

పరవాలేదు నా మూర్ఖత్వం వల్లే నీ జీవితం నాశనం అయింది ఇక నిన్ను దూరం చేసుకోను స్థిరంగా పలికాడు

వద్దండీ నన్ను ఇలాగే చివికి పోనివ్వండి నా గురించి మీరు సంపంలో ి తకవేయ

కల్పన చెప్పిన మాటలన్నీ కొట్టేసాడు అయినా కల్పన అంగీకరించలేదు అతనికి చాలా కోపం వచ్చింది

నీకు నా మీద ప్రేమ ఉందా? లేదా ?ప్రశ్నించాడు

ఉంది చప్పున తలూపింది

అయితే నాతోరా' అంటూ తలుపు తీసుకుని హాల్లోకి వచ్చాడు ఉయ్యాల బల్ల మీద నిద్రపోతూ ఉంది ఒక వయసు మళ్ళిన వనిత


మోహన్ ఆమెను పిలిచాడు లేచింది

అయిపోయిందా' హిందీలో ప్రశ్నించింది వెకిలిగా నవ్వుతూ

ఆమె ఆ గృహ యజమానురాలు

మోహన్ ఆఫీస్ పనిమీద రెండు రోజుల క్రితం బొంబే వచ్చాడు తన స్నేహితుడు ప్రతాప్ ఇంట్లో దిగాడు పనులన్నీ పూర్తి చేసుకున్నాడు ప్రతాప్

# ఇ·వేమన·పద్యాలు




ఎవ్వరెవరి గుణము లేమైన మానరు
చక్కబెట్ట వశమె కుక్కతోక
గడుసురాలు మగని గంపపెట్టమ్మదా
విశ్వదాబిరామ వినురవేమ

మోహన్‌కు పార్టీ ఇచ్చాడు

ప్రతాప్‌కు అమ్మాయిల కోసం వెళ్ళడం బాగా అలవాటు మోహన్ వద్దన్నా ఎలాగో ఒప్పించి ఇక్కడకు తీసుకు వచ్చాడు ఆగృహ యజమానురాలు మహంతీకి చెరొక నాలుగు వందలు సమర్పించి చెరో గదిలోకి నడిచారు అదృష్టవశాత్తూ మోహన్ వెళ్ళిన గదిలో కల్పన ఉంది

మోహన్ క్షణాల మీద పథకం ఆలోచించాడు

మేడమ్! ఆగదిలో పిల్ల చాలా బాగుంది మా బాస్ సేట్ చమన్‌లాల్‌కు ఆ పిల్లను ఈ రాత్రి అప్పగిస్తే నీకు చాలా డబ్బు దొరకుతుంది

## వెలుగు రేఖలు

అన్నాడు మోహన్ హిందీలో

ఆమె మొహం చిట్లించింది

ఆమె సందేహం మోహన్ గ్రహించాడు జేబులో నుండి నోట్లకట్టలు తీసి ఆమె ముందు నిర్లక్ష్యంగా విసిరి కొట్టాడు

మేడమ్! ఈ సొమ్ము అడ్వాన్స్‌గా ఉంచు ఉదయం ఆమెతోపాటు మరింత సొమ్ము తెచ్చిస్తాను అన్నాడు

డబ్బు కట్టలు చూసే సరికి ఆమె మొహం వికసించింది ఎదిలంగా లెక్క బెట్టింది రెండువేలు ఉన్నాయి

డబ్బు మైకం ఆమె కళ్ళు కప్పింది

పిల్లను తీసుకువెళ్ళు ఉదయం ఏడింటి కల్లా నాకు తెచ్చి అప్పగించాలి తల వూపాడు

మోహన్ హృదయం సంతోషంతో గంతులు వేసింది స్నేహితుడి కోసం చూసాడు అతను ఏగదిలో ఉన్నాడో తెలియలేదు

వెనక్కి తిరిగి కల్పన రూమ్‌లోకి వచ్చాడు ఆమెను తీసుకుని ఆ ఇంటి యజమానురాలు దగ్గరకు వచ్చాడు ఆమె కల్పనను చూసింది

ఆమెను ఉదయం తెచ్చి అప్పగించాలి మోహన్‌ను హెచ్చరించింది అలా కష్టమర్స్ వెంట అమ్మాయిలను పంపడం ఆవిడకు అలవాటే అదీకాక మోహన్ ఎక్కువ డబ్బు ఇచ్చేసరికి ఆవిడ మరిక ఏం ఆలోచించలేదు

మోహన్ కల్పన చెయ్యి పట్టుకుని బైటకు తీసుకు వచ్చాడు ఆవిడ కూడా వెంటవచ్చి ఆటో మాట్లాడింది మోహన్ పెద్ద హోటల్ ఎడ్రస్ చెప్పాడు

ఆటో కదిలింది కొంత దూరం వచ్చాకా మోహన్ జేబులో మిగిలిన డబ్బు చూసి లెక్క పెట్టాడు ఐదు వందలు ఉన్నాయి ఈ డబ్బుతో ఇల్లు చేరవచ్చు అన్న ధైర్యం వచ్చింది

ఆటో మోహన్ చెప్పిన హోటల్‌ముందు ఆగింది మోహన్ కల్పన ఆటో తిరిగి వెళ్ళిపోయే వరకు అక్కడే నిలబడి పోయారు

ఆ తరువాత మోహన్ మరొక ఆటో పిల్చి స్టేషన్‌కు పోనివ్వమన్నాడు

★ ★ ★ ★ ★

విజయవాడకి ట్రైన్ లేదు ఏదో ట్రైన్ బయల్దేరటానికి సిద్ధంగా ఉంటే అది ఎక్కేసారు ముందు ఈ వూరి నుండి బైట పడితే చాలు అన్న ఆదుర్దాలో ఉన్నాడు మోహన్

ఎలాగైతే నేం నాలుగు రోజులకు విజయవాడలో దిగారు కల్పన మోహన్

నేను ఇంటికి రాలేనండీ దిగులుగా అంది కల్పన

నువ్వేం కావాలని తప్పు చెయలేదు విద్రోహక శక్తులు నీ జీవితాన్ని నలిపి నాశనం చేసాయి ఇదంతా నీ ఇష్ట పూర్వకంగా జరగలేదు మోహన్ కల్పన మాటలు కొట్టి పారేసాడు

ఇద్దరూ ఆటో లో ఇంటికి బయల్దేరారు

మోహన్‌కు తను తీసుకున్న నిర్ణయం సముచితంగా అనిపించ సాగింది

కల్పన దూరం అయ్యాక విరక్తితో అతను తాగాడు తిరిగాడు కొందరి దుర్మార్గానికి గురైన తన కల్పనను తాను చేయూత ఇచ్చి తన జీవితంలోకి తిరిగి ఆహ్వానించడం చాలా మంచి పని అనిపించింది

ఆటో మోహన్ ఇంటి ముందు ఆగింది అప్పుడే తూర్పున వెలుగురేఖలు విచ్చుకుంటున్నాయి

సంతృప్తి నిండిన మనసుతో కల్పన తన ఇంట్లోకి అడుగు పెట్టింది □